శ్రీ గురు రాఘవెంద్రయ నమః



# మన దేవాలయాలు

E-Magazine

manatemples.net

సంపుటి: 2 నెల :జున్-2016 సంపాదకులు: వెంకట గిరి చార్యులు

Manatemples.net ద్వారా ప్రచురించబడుతున్న తొలి మాస పత్రిక (E-Magazine) ను మా తల్లి,తండ్రులు అయిన నరసింహ చారి జోషి మరియు లక్ష్మిబాయి గార్ల కి అంకితం ఇస్తున్న. నేను ఈ రోజు ఈ స్థాయి లో ఉండి భగవంతుడి కి సేవ చేయగలుగుతున్నాను అంటే దానికి వారి కృషి ఎంతో గాను ఉంది .

తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న అన్ని స్వయం భు దేవాలయాలు(చిన్న,పెద్ద) మరియు పురాతన దేవాలయాలు అన్నింటిని ఒకే దగ్గర కనిపించేలా చేసి వాటిని వెలుగోలోకి తీసుకోని రావలని.. ఎవరికి తెలియని చాల పురాతన దేవాలయాలు ను అందరికి తెలుస్తాయి అన్న మంచి ఉద్దేశ్యం తో మేము చేస్తున్న చిన్న ప్రయత్నం!! ఈ మా చిన్న ప్రయత్నం లో ఏవైనా అక్షర దోషాలు ఉన్న, సమాచారం లో ఏదైనా లోపాలు ఉన్న పెద్ద మనసుతో మీరు మన్నించి మాకు సరి ఆయన సమాచారం అందిస్తారు అని మా మనవి .

మీరు మీ చుట్టూ ప్రక్కల ఏవైనా పురాతన దేవాలయాలు ఉంటె దయచేసి వాటికీ సంబందించిన వివరాలు మరి వాటికీ సంబందించిన చిత్రాలు తీసి info@manatemples.net పంపించగలరు అని ప్రార్ధన!!

ఈ మాసం దైవాంశాలు

1.నిర్జల ఏకాదశి

2.శని త్రయోదశి

3.ఏరువాక పౌర్ణమి

4.సంకట చతుర్థి

5.యోగిని ఏకాదశి

6. ఆలయ దర్శనం

- పంచారామాలు

www.manatemples.net www.manatemples.net/emagazine

https://www.facebook.com/manatemples?ref=bookmarks

https://plus.google.com/116577013557096396712

# నిర్జల ఏకాదశి(16.06.2016)

---------------------------------------------------------------------------



జ్యేష్ట మాసం లో శుక్ల పక్షం లో వచ్చే ఏకాదశి ని నిర్జల ఏకాదశి అని పిలుస్తారు .24 ఏకాదశి ల లో ఎంతో ప్రాముక్యత గల ఏకాదశి నిర్జల ఏకాదశి . దీనినే బీమా సేని ఏకాదశి అని కూడా అంటారు . జలం కూడా తీసుకోకుండా ఉపవాసం ఉండి ఉపవసానంతరం శ్రీ మహా విష్ణువు కి భక్తీ శ్రద్దలతో పూజ కర్యాక్రమాలు నిర్వహిస్తారు. అందుకే ఈ ఏకాదశి చాల కటినమైనది అని కూడా అంటారు .

24 ఏకాదశి లు ఉపవాసం ఉండలేని వాళ్ళు ఈ ఒక్క నిర్జల ఏకాదశి ఉపవాసం ఉండడం వలన అన్ని ఏకాదశి ల ఫలం లబిస్తుంది అని చెబుతుంటారు .

నిర్జల ఏకాదశి ని పాండవ ఏకాదశి అని,బీమా సేని ఏకాదశి అని కూడా అంటారు . పాండవులలో రెండవ వాడు అయిన బీమసేనుడు భోజన తమ్బుధాలు లేకుండా ఉండలేడు అటువంటి బీమసేనుడు శ్రీ మహా విష్ణువు కి సరి ఆయన నివేదన చేయలేకపోతున్నాను అని బాదతో వ్యాస మాహర్షి ని కలిసి తన బాద ను వివరిస్తాడు అప్పుడు వ్యాసుడు నిర్జల ఏకాదశి ప్రముక్యతను వివరించి ఈ ఒక్క ఏకాదశిని భక్తీ శ్రద్దలతో ఉండడం వలన 24 ఏకాదశి ల ఫలం లబిస్తుంది అని వివరిస్తాడు . అందుకే ఈ ఏకాదశి కి పాండవ ఏకాదశి అని,బీం సేని ఏకాదశి అని పిలుస్తారు .

నిర్జల ఏకాదశిని పాటించడం వలన జీవితం లో కలిగే అన్ని దుఃఖాలు ,రోగాలు తొలిగిపోతాయని పురాణాలూ చెబుతున్నాయి .

# శనిత్రయోదశి(18.06.2016)

-----------------------------------



"నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రహం
ఛాయా మార్తాండ సంభూతం నమామి శ్రీశనైశ్చరం"

ప్రతి మానవుడు, ప్రతి జీవి శని ప్రభావానికి లోనవ్వనివారు అంటూ ఎవ్వరూ ఉండరు. శనికి ఇష్టమైన రోజు శనివారం, అలాగే తిథి త్రయోదశి కలిసినందున శని త్రయోదశి అనగా శనికి చాలా ఇష్టం. మూడు దోషాలను పోగొట్టి మానవులు కోరుకున్న యోగాన్ని అందించేవాడు శనేశ్వరుడు. ఈ శని త్రయోదశి చాలా విశిష్టమైన రోజు. ఈ శని త్రయోదశినాడు శనికి ఇష్టమైన నువ్వులనూనె, నల్లని వస్త్రం, బెల్లం, నల్లనువ్వులు, నీలపు వర్ణం కలిగిన పువ్వులతో శనేశ్వరుని అర్చించినట్లైతే మృత్యుభయం తొలగిపోయి ఆరోగ్యం, ఆర్ధికం, ప్రశాంతత, అభివృద్ధిని ఇస్తాడు.

కాగా త్రయోదశి తిథి, శనివారం శనికి ప్రీతికరమైనవి. శనీశ్వరునికి జ్యేష్ట శుద్ధ త్రయోదశి నాడు తైలాభిషేకం శ్రేష్ఠమైనదంటారు. అలాగే ప్రతి నెలా వచ్చే త్రయోదశి తిథినాడు తిలదానం కూడా ప్రశస్తమని చెబుతారు. దశరథుడు, నల మహారాజు, పరీక్షిత్తు, ధర్మరాజు మొదలైనవారు కష్టాల్లో శనిని పూజించి భక్తితో తరించారని కథనాలు ఉన్నాయి.

హనుమంతుడుని పూజించుట వలన శని భగవానుడి యొక్క ఉనికిచే ఏర్పడే 'ప్రతికూల' ప్రభావాల నుండి ఉపశమనాన్ని పొందవచ్చని విశ్వసిస్తారు. రామాయణంలో, హనుమంతుడు రావణుడి బారి నుండి తనను రక్షించినందుకు కృతజ్ఞతగా, ఎవరైతే హనుమంతుని, ముఖ్యంగా శనివారాలలో, పూజ చేసి ప్రార్థిస్తారో, వారు శనిగ్రహం యొక్క "దుష్ప్రభావాల" నుండి విముక్తులగుదురు, లేదా కనీసం వాటి ప్రభావము తగ్గుతుందని శని హనుమంతునికి ప్రమాణం చేశాడు.

# ఏరువాక పౌర్ణమి(20.06.2016)

---------------------------------------



మనకు అన్నం పెట్టె రైతన్నలకు,గ్రామాల్లో ఉండే ప్రతి ఒక్కరికి , మనందరికీ ఎంతో ప్రీతీ పాత్రమైన రోజు జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి పౌర్ణమి రోజునే ఏరువాక పౌర్ణమి అని కూడా పిలుస్తారు .ఈ రోజున రైతులు పొలాలు దుక్కు దున్ని రాబోయే వర్షాకాలానికి పంటలు వేసుకోడానికి సిద్దంగా ఉంచుకుంటారు .

ఈ దినమున రైతులు వ్యవసాయానికి వాడే పరికరాలను అన్ని శుబ్రం చేసుకొని ,చూడ చక్కగా అలంకరించి ,అలాగే బసవన్నలను శుబ్రం చేసి,రంగు రంగు రంగులతో అలంకరించి,వాటికి దిష్టి తగలకుండా మేడలో గంటలు వేసి , బాజా బజంత్రిలతో పొలానికి తీసుకోని వెళ్ళి భూమిని దుక్కి దున్ని ఏరువాక ప్రారంబించే శుభా దినము . ఇలా చేయడం వలన పంటలు బాగా పండుతాయని ,సిరి సంపదలతో ,సుఖ సంతోషాలతో ఉంటారు అని విశ్వాసం .

గోపలురుకు గిరి యజ్ఞం ,కర్షకులకు ఏరువాకా యజ్ఞముగా ,బ్రాహ్మణులకు మంత్రం జపమే యజ్ఞముగా చేయుదురని విష్ణు పురాణం తెలియచేస్తున్నది . ఏరువాక పౌర్ణమి చాల ప్రాచీనమైన పండుగ .

# సంకటహర చతుర్ధి

----------------------------------



ప్రతి మాసం లో వచ్చే బహుళ చతుర్ధశిని "సంకటహర చతుర్ధి" అని అంటారు. ఈ పర్వదినాన వినాయకుడిని అర్చిస్తే సకల కష్టాలు దూరమవుతాయని పురోహితులు చెబుతున్నారు. ప్రతినెలలో వచ్చే సంకటహర చతుర్ధి కంటే మాఘమాసంలో వచ్చే సంకటహర చతుర్ధి నాడు విఘ్నేశ్వరునికి ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేయిస్తే పుణ్యఫలములు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు సూచిస్తున్నారు. అలాగే ప్రతి మాసంలో వచ్చే సంకటహర చతుర్ధి రోజున వినాయకునికి నిష్టతో పూజించి ఉండ్రాళ్లు నైవేద్యముగా సమర్పించే వారికి ఈతిబాధలు తొలగిపోతాయని విశ్వాసం. ఇంకా సంకటహర చతుర్ధి నాడు సూర్యోదయానికి ముందే లేచి, శుచిగా స్నానమాచరించి, ఇంటిని, పూజగదిని శుభ్రం చేసుకోవాలి.

పసుపు, కుంకుమలు, పుష్పాలతో పూజామందిరమును దివ్య సుందరముగా అలంకరించుకుని పూజకు సిద్ధం చేసుకోవాలి. అదే రోజున వినాయకుని ఆలయాల్లో జరిగే అభిషేకాలు, ప్రత్యేక పూజలు పూర్తయ్యాక విఘ్నేశ్వరుని దర్శించుకోవాలి. ఇంకా సంకట హర చతుర్ధినాడు ఆలయాల్లో జరిగే అభిషేకాలకు సుగంధ ద్రవ్యాలు, పుష్పాలు, గరిక మాల వంటివి సమర్పించుకుంటే సకల సంపదలు, సుఖసంతోషాలు చేకూరుతాయి.

అదే రోజు ఆరు గంటలకు ఇంట్లో దీపమెలిగించి వినాయక ప్రతిమ లేదా ఫోటోను గరికమాలను అలంకరించుకుని, పంచహారతినిచ్చి నైవేద్యం సమర్పించుకునే వారికి ఆర్థిక వృద్ధి, వ్యాపారాభివృద్ధి, ఉన్నత పదవులు వంటి శుభ ఫలితాలుంటాయని పురోహితులు చెబుతున్నారు.

## యోగిని ఏకాదశి

జ్యేష్ట మాసం లో బహుళ పక్షం లో వచ్చే ఏకాదశిని యోగిని ఏకాదశి అంటారు.యోగిని ఏకాదశి రోజున శ్రీ మహా విష్ణువుని పూజిస్తే కష్టాలు మరియు బాదలు తీరిపోతాయని పురాణాలూ చెబుతున్నాయి .

manatemples.net

# పంచారామాలు

-------------------------

దేవతలకు ,రాక్షసులకు జరిగిన యుద్ధం లో  శ్రీ కుమారస్వామి తారకాసురుడు అనే రాక్షసుణ్ణి వదించి అతని కంఠం లోని అమృత లింగాన్ని అయిదు ఖండాలుగా కండిస్తాడు. ఆ అయిదు అయిదూ ప్రదేశాల్లో పడుతాయి  అవె  పంచారామాలు .

(1) అమరారామము (అమరావతి )

(2) సోమారామము (బీమవరం)

(3) క్షీరారామము  (పాలకొల్లు )

(4) ద్రాక్షారామము (ద్రాక్షారామము )

(5) కుమారారామము (సామర్లకోట )

## అమరేశ్వర స్వామి దేవాలయం -అమరావతి

---------------------------------------------------



పంచారామ క్షేత్రాల్లో ఒకటైన  అమరావతి గుంటూరు జిల్లలో ఉంది . చాల పురాతన దేవాలయం .

రెండు అంతస్తులుగా విస్తరించిన దేవాలయం లో ఈ శివలింగాన్ని శివుడే స్వయంగా ప్రతిష్టించాడని దేవతలు,కిన్నరలు,యక్షులు  ఇక్కడ పూజ చేసే వారని పురాణ గాథ .

ఈ పుణ్య తీర్థం దగ్గర  కృష్ణ నది  కొద్ది దూరం వాయువ్య దీషగా ప్రవహిస్తుంది .  అద్బుతమైన శిల్పకళ ఎంతో అందంగా ,రమణీయంగా ఉంటుంది .

## శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి దేవాలయం -భీమవరం

-----------------------------------------------------------------



పంచారామ క్షేత్రాల్లో రెండోవదైన సోమారామం క్షేత్రం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో వెలసింది . ఇక్కడ స్వామి వారు శ్రీ సోమేశ్వర ,జనార్ధన స్వామి గ వెలుగొందుతున్నారు .

4 వ శతాబ్దం లో చాళుక్యులు కాలం లో నిర్మించిన ఈ దేవాలయం ఎంతో ప్రసిద్దిగాంచిన క్షేత్రం . ఈ క్షేత్రం లో ని లింగాన్ని చంద్రుడు ప్రతిష్టించినట్లు పురాణాలూ చెబుతున్నాయి . గర్భ గుడి సమీపం లో అన్నపూర్ణ దేవి ఆలయం ఉంది . ఇక్కడ ఆలయ ప్రాంగణం లో ఉన్న కొలనుని సోమగుండం అని కూడా పిలుస్తారు .

దేవాలయ ప్రాంగణం లో మనం ఆంజనేయ స్వామి ,కుమార స్వామి ,నవగ్రహాలు ,సూర్య దేవుడు ,గణపతి లను దర్శిన్నుచ్కోవోచు .

manatemples.net

## శ్రీ క్షీర రామలింగేశ్వర దేవాలయం - పాలకొల్లు

-------------------------------------------------------------



పంచారామ క్షేత్రాల్లో మూడవదైన క్షీర రామం పాలకొల్లు పట్టణం లో వెలసింది .పాలవలె మెరిసే రెండున్నర అడుగుల ఎత్తున్న శివలింగం ఇక్కడ భక్తులను ఎంతో విశేషంగా ఆకర్షిస్తుంది .
ఇక్కడ వెలసిన అమ్రుతలింగాన్ని , బ్రమహాది దేవతలు వెంట రాగ శ్రీ మహావిష్ణువు ఇక్కడ ప్రతిష్టించి శివుని కోరిక పై క్షేత్ర పాలకుడిగా లక్ష్మి సమేతుడై జనార్ధన స్వామి గ కొలువైనాడు .

శ్రీ మహావిష్ణువు ప్రతిష్టించిన అమృత లింగాన్ని శ్రీ రాముడు భక్తి శ్రద్దలతో పుజించుతచే శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి అనే నామదేయం స్వామికి స్తిరపడింది .
శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామికి అభిముఖంగా గల ప్రకార మండపం లో కుడి ప్రక్కన త్రిపుర సుందరి దేవి కొలువుదీరింది . ఆలయ ప్రాంగణం లో విఘ్నేశ్వర , గోకర్నేశ్వర , సుబ్రమణ్య స్వామి ఆలయాలు ప్రాదనమైనవి .

## భీమేశ్వరాలయం -ద్రాక్షారామము

----------------------------------------



పంచారామ క్షేత్రాల్లో నల్గోవదైన ద్రాక్షారామము తూర్పు గోదావరి జిల్లలో ఉంది . ఇక్కడ భీమేశ్వర స్వామి లింగాకారం లో ఉన్నాడు . లింగం సగ బాగం నల్లగా , సగ బాగం తెల్లగా ఉంటుంది . అర్ధనారిశ్వరుడు అనటానికి ఇది నిదర్శనం . ఇక్కడ లింగం 60 అడుగుల ఎత్తు ఉంటుంది .
దక్ష ప్రజాపతి ఇక్కడ యజ్ఞం చేయడం వలని దీనికి ద్రాక్షారామం అని పేరు వచ్చింది . అద్భుతమైన శిల్ప సంపద ,మహాశివరాత్రికి ఘనంగా ఉత్సవాలు జరుగుతాయి . ఆలయం లో వినాయకుడి తొండం కుడి చేతి మీదగా ఉంటుంది . కాశి లోని విశ్వేశ్వరాలయం లో కూడా ఇలాగె ఉంటుంది . చాళుక్యుల కాలం లో దేవాలయాన్ని నిర్మించినట్లు సాశానల ద్వారా తెలుస్తుంది.

## కుమార రామ భీమేశ్వర స్వామి దేవాలయం - సామర్లకోట

---




తూర్పు గోదావరి జిల్లా లోని సామర్లకోటలో వెలసిన భీమేశ్వరాలయాన్ని కుమారారామం అంటారు.కుమారా స్వామి ప్రతిష్టించిన లింగం కాబట్టి దానికి ఆ పేరు వచ్చింది అని చెబుతారు .
చాళుక్యులు కాలం లో నిర్మించిన ఈ దేవాలయం ద్రాక్షారామం దేవాలయాన్ని పోలి ఉంటుంది .రెండు అంతస్తుల సువిశాల ఆలయ ప్రాంగణం మద్య గర్బ గుడి లో భీమేశ్వర స్వామి కొలువై ఉన్నడు. భీమేశ్వరాలయంలో కొలువైన అమ్మవారు భళా త్రిపుర సుందరి .

జులై సంచిక నుంచి మన దేవాలయాలు మాస పత్రిక ను E-Magazine ద్వార శ్రోతలకు పంపించడం జరుగుతుంది.పత్రిక కావలసిన వారు నెలసరి చందాను Net Banking ద్వారా పంపవచ్చు .

నెలసరి చందా : Rs 20/- విదేశాల్లో ఉన్న శ్రోతలకి 3$

సంవత్సర చందా : Rs 240/- విదేశాల్లో ఉన్న శ్రోతలకి 30$

Net Banking Details: C. Venkata Giri Chary,
STATE BANK OF INDIA
A/C No 20136630291,
Ifsc Code: SBIN0012655

నెట్ బ్యాంకింగ్ ద్వార చందా చెల్లింపు చేసిన తరువాత మీ Mail Id ని info.manatemples@gmail.com కి పంపగలరు. ప్రతి ఒక్కరు E-Magazine ను తీసుకోని సంస్థ కు ఆర్థికంగా సహాయ పడగలరు అని మనవి.